ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ
అన్ని నియోజకవర్గాల్లో విజ్ఞాన్ పత్రికకు విలేఖరులు కావలెను
ఫోన్ నెం. 9951775293

VIGNAN PATRIKA

APTEL/2024/89102

# విజ్ఞాన్ పత్రిక

తెలుగు దినపత్రిక (Telugu Daily Paper)

సంపుటి : 02 సంచిక : 43 ఎడిటర్ : కలికి ఉదయ్ కుమార్ రెడ్డి బుధవారం 11 మార్చి 2026 పేజీలు : 04 వెల : 02

# యుద్ధ ప్రభావంతో గ్యాస్ భారం




- ★ విశాఖ హోటల్స్‌కు తాకిన యుద్ధ ప్రభావం..!
- ★ మరో రెండు రోజుల్లో అన్నీ క్లోజ్
- ★ ముడి చమురు, గ్యాస్ సరఫరాలో తీవ్ర అంతరాయం
- ★ విశాఖ హోటల్స్‌కు తాకిన యుద్ధ ప్రభావం
- ★ ఇప్పటికే సుమారు 20 శాతం హోటళ్లు, రెస్టారెంట్లు క్లోజ్
- ★ తెలంగాణలో హోటల్స్ బంద్.?
- ★ గ్యాస్ సెగతో అసోసియేషన్ కీలక నిర్ణయం
- ★ హోటళ్లలో టిఫిన్లకు గుడ్‌బై
- ★ ఇరాన్, అమెరికా యుద్ధంతో గ్యాస్ కొరత
- ★ అధిక గ్యాస్ అవసరమయ్యే దోశ, వడ వంటి ఫలహారాలు తాత్కాలికంగా నిలిపివేత
- ★ తాత్కాలికంగా నిలిపివేస్తున్నట్లు హోటల్ నోటీసు బోర్డుల్లో ప్రత్యక్షం
- ★ దోశకు బదులు శాండ్ విచ్ అందిస్తున్న హోటల్స్

## ఇండిగో సీఈఓ రాజీనామా

- ఇండిగో దారుణమైన ఆపరేషనల్ ఫెయిల్యూర్ తర్వాత కేంద్రం ఇండిగోపై కన్నెర్ర
- ఇండిగో దారుణమైన ఆపరేషనల్ సమయంలోనే సీఈఓ రాజీనామాను కోరిన పౌరవిమానయాన శాఖ
- కంపెనీ నిర్వహణ బాధ్యతలు చేపట్టిన రాహుల్ భాటియా
- ఇండిగో మేనేజింగ్ డైరెక్టర్‌గా పనిచేస్తున్న భాటియా
- తదుపరి ఏర్పాట్లు జరిగే వరకు కంపెనీ వ్యవహారాలను పర్యవేక్షిస్తారని ఎయిర్‌లైన్ ధృవీకరణ



## 'ఇంటిగ్రేటెడ్ స్ట్రాటజిక్ మెటీరియల్ హబ్'గా ఏపీ..



- త్వరలో టైటానియం, స్ట్రాటజిక్ మెటీరియల్స్ మిషన్..
- వచ్చే 10 ఏళ్లలో రూ.50,000 కోట్ల పెట్టుబడులే లక్ష్యం..
- గనుల శాఖపై సమీక్షలో ముఖ్యమంత్రి చంద్రబాబు..
- శ్రీకాకుళంలో టైటానియం పార్క్ -- సంవత్సరానికి 15 లక్షల టన్నుల ఉత్పత్తి లక్ష్యం.
- అనకాపల్లిలో రేర్ ఎర్త్ కారిడార్
- సంవత్సరానికి 25,000 టన్నుల ఉత్పత్తి లక్ష్యం.
- మచిలీపట్నంలో సమగ్ర టైటానియం మరియు రేర్ ఎర్త్ కారిడార్ ఏర్పాటు చేయాలని ప్రతిపాదన
- తెలుగు వైభవాన్ని ప్రపంచానికి చాటేలా అమరావతి అభివృద్ధి : సీఎం చంద్రబాబు
- సీఎం చంద్రబాబు అధ్యక్షతన 59వ సీఆర్డీఏ అథారిటీ సమావేశం
- రాజధానిలోని వివిధ సంస్థలకు జరపాల్సిన భూ కేటాయింపులు,
- మౌలిక వసతులపై ప్రధానంగా చర్చ,
- తెలుగు కల్చరల్ సెంటర్ నిర్మాణానికి రూ. 119 కోట్లు

తెలుగు వైభవాన్ని ప్రపంచానికి చాటుతూ భావితరాలకు అందించేలా అమరావతిని అభివృద్ధి చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు. రాజధానిలో సెల్ఫ్ ఫైనాన్స్ ప్రాజెక్టులను చేపట్టేలా అధికారులు దృష్టి సారించాలని ఆదేశించారు. క్రీడలు, పర్యాటకానికి పెద్ద పీట వేసేలా ప్రణాళికలు ఉండాలని తేల్చి చెప్పారు. పెట్టుబడులు పెట్టడానికి వచ్చే సంస్థలతో అధికారులు నిరంతరం సంప్రదింపులు కొనసాగించాలని దిశానిర్దేశం చేశారు.

## కోవిడ్ వ్యాక్సిన్ సైడ్ ఎఫెక్ట్స్

- సుప్రీం కోర్టు 'నో-ఫాల్ట్' కాంపెన్సేషన్ ఆర్డర్
- బాధితులకు ఊరట!
- సుప్రీంకోర్టు కీలక తీర్పు
- 'నో-ఫాల్ట్' కాంపెన్సేషన్ ఆర్డర్
- ప్యానెల్ ఏర్పాటుకు సుప్రీంకోర్టు నిరాకరణ
- సుప్రీంకోర్టు కూడా నిర్ణయంలోని అంశాలను స్పష్టం




## 11 కార్పొరేషన్లు, 75 మున్సిపాలిటీలకు ప్రత్యేక అధికారుల నియామకం

ఏపీలో మున్సిపల్ కార్పొరేషన్లకు ప్రత్యేక అధికారులు
11 మున్సిపల్ కార్పొరేషన్లు, 75 మున్సిపాలిటీ, నగర పంచాయతీల్లో ప్రత్యేక అధికారులను నియమిస్తూ ఆదేశాలు జారీ
ప్రత్యేక అధికారులుగా వ్యవహరించనున్న కలెక్టర్లు

రాష్ట్రంలో 11 కార్పొరేషన్లు, 75 మున్సిపాలిటీల్లో ప్రత్యేక అధికారుల పాలన అమల్లోకి వచ్చింది. ఆయా జిల్లాల కలెక్టర్లు ప్రత్యేక అధికారులుగా వ్యవహరిస్తారు. నేటి నుంచి 6 నెలల పాటు లేదా ప్రజాప్రతినిధులు ఎన్నికయ్యే వరకు ప్రత్యేక అధికారుల పాలన ఉంటుందని ప్రభుత్వం ఉత్తర్వుల్లో పేర్కొంది.

## అన్ని ప్రాంతాల సమగ్ర అభివృద్ధి

- ♦ మూడు ప్రధాన ఎకనమిక్ రీజియన్ల ఏర్పాటుపై దృష్టి
- ♦ 2047 నాటికి స్వర్ణాంధ్రప్రదేశ్ ను సాకారం చేయడమే లక్ష్యం
- ♦ తాజాగా మరో రెండు ఎకనమిక్ రీజియన్లు ఏర్పాటు సహా వాటికి సీఈఓలను నియమించిన ప్రభుత్వం
- ♦ అమరావతితో, తిరుపతి ఎకనమిక్ రీజియన్లు

'స్వర్ణాంధ్ర 2047' ప్రణాళిక అనేది 2047 నాటికి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని సమగ్ర అభివృద్ధి సాధించిన, సుసంపన్నమైన స్వర్ణాంధ్రప్రదేశ్‌గా స్థాపించడమే లక్ష్యంగా రూపొందించిన ఒక దీర్ఘకాలిక అభివృద్ధి స్ట్రాటజీ.

## పశ్చిమాసియా ఉద్రిక్తతల ప్రభావం భారతీయులపై పడనీయవద్దు

- మంత్రులకు ప్రధాని మోదీ దిశానిర్దేశం
- ఇరాన్- అమెరికా, ఇజ్రాయెల్ వార్ ఎఫెక్ట్
- భారీగా పెరుగుతున్న పెట్రోలియం ఉత్పత్తులు ధరలు
- వాటి ప్రభావం భారతీయులపై పడకుండా చూడాలని మంత్రులకు ప్రధాని మోదీ ఆదేశం
- వంట గ్యాస్‌కు అధిక ప్రాధాన్యత

పశ్చిమాసియా ఉద్రిక్తతలు మరింత తీవ్రమవుతున్న నేపథ్యంలో ప్రధాని నరేంద్ర మోదీ, కేంద్ర మంత్రులకు మంగళవారం కీలక సూచనలు చేశారు. పెట్రోలియం ఉత్పత్తుల ధరలు, సరఫరాలపై పడే ప్రభావం నుంచి భారతీయులకు రక్షణ కల్పించాలని



ఆదేశించారు. ఇందుకోసం కేంద్ర మంత్రులు అందరూ సమన్వయంతో పనిచేయాలని ఆయన స్పష్టం చేసినట్లు అధికారిక వర్గాలు తెలిపాయి.

# పశ్చిమాసియా ఉద్రిక్తతల ప్రభావం భారతీయులపై పడనీయవద్దు

ఇరాన్‌పై అమెరికా, ఇజ్రాయెల్‌లు దాడులు చేసినప్పటి నుంచి పశ్చిమాసియాలో తీవ్ర ఉద్రిక్తతలు నెలకొన్నాయి. దీని వల్ల అంతర్జాతీయ మార్కెట్లో ముడిచమురు ధరలు భారీగా పెరుగుతున్నాయి. అంతేకాదు భారతదేశంలో ఎల్?పీజీ సహా ఇతర పెట్రోలియం ఉత్పత్తుల కొరత ఏర్పడవచ్చనే ఆందోళనలు చెలరేగుతున్నాయి. ఎందుకంటే, భారతదేశం తన ముడిచమురు, సహజ వాయువు అవసరాల కోసం దిగుమతులపైనే ఎక్కువగా ఆధారపడుతోంది. అందుకే పెరిగిన ధరల భారం సామాన్య ప్రజలపై పడకుండా ప్రధాని మోదీ తగు చర్యలు తీసుకుంటున్నారని ప్రభుత్వ వర్గాలు పేర్కొన్నాయి. పెట్రోలియం ఉత్పత్తులు, వంట గ్యాస్ కొరత లేకుండా చూడాలని ఆయన మంత్రులకు దిశానిర్దేశం చేశారని చెప్పాయి.

**మంత్రులతో మోదీ భేటీ :** మంగళవారం ప్రధాని మోదీ, విదేశీ వ్యవహారాల మంత్రి ఎస్.జైశంకర్, చమురు శాకామంత్రి హర్దీప్ సింగ్ పూరీ, ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్, వాణిజ్య శాఖామంత్రి పీయూశ్ గోయల్‌లతో భేటీ అయ్యారు. ప్రస్తుతం దేశంలోని ఇంధన నిల్వల పరిస్థితిపై సుదీర్ఘంగా చర్చించారు. నిజానికి భారతదేశంలో తన ఇంధన అవసరాల కోసం పశ్చిమాసియా దేశాలపై ఎక్కువగా ఆధారపడుతోంది. అయితే, ప్రస్తుతం ఇతర దేశాల నుంచి కూడా చమురు దిగుమతులు చేసుకుంటోంది. ముఖ్యంగా అమెరికా, రష్యా, వెనెజువెలా, ఆస్ట్రేలియా సహా ఇతర ఓషియానిక్ దేశాల నుంచి ముడి చమురును సేకరిస్తోందని సమాచారం.

**వంట గ్యాస్‌కు అధిక ప్రాధాన్యత**

మరోవైపు కేంద్ర ప్రభుత్వం, దేశంలో ఎల్‌పీజీ, సీఎన్‌జీ, పైప్‌డ్ వంట గ్యాస్ సరఫరాలకు ఎలాంటి ఇబ్బంది ఏర్పడకుండా, సహజ వాయువు కేటాయింపుల క్రమాన్ని మార్చింది. గృహ అవసరాలకు, రవాణా రంగాలకు నిరంతరాయంగా సరఫరాలు చేసేందుకు వీలుగా ఎల్?పీజీ ఉత్పత్తి, సీఎన్?జీ, పైప్?డ్? వంట గ్యాస్?కు మిగిలిన అన్ని రంగాల కంటే అధిక ప్రాధాన్యత ఇవ్వాలని ఆదేశించింది. ఇరాన్ వర్సెస్ అమెరికా, ఇజ్రాయెల్? యుద్ధం తీవ్రమవుతున్న నేపథ్యంలో మన దేశ? గ్యాస్ సరఫరా 30 శాతం మేర తగ్గింది. ఈ నేపథ్యంలోనే చమురు మంత్రిత్వశాఖ గెజిట్ నోటిఫికేషన్ విడుదల చేసింది. భారతదేశంలో రోజు వారీ గ్యాస్ వినియోగం 191 మిలియన్ స్టాండర్డ్? క్యూబిక్? మీటర్లు. ఇందులో సగభాగం దిగుమతుల ద్వారానే వస్తోంది. హోర్ముజ్ జలసంధి గుండా ట్యాంకర్ల రాకపోకలు నిలిచిపోవడంతో, పశ్చిమాసియా నుంచి రావాల్సిన సుమారు 60 ?మిలియన్ స్టాండర్డ్? క్యూబిక్? మీటర్ల గ్యాస్ సరఫరా నిలిచిపోయింది. అందుకే ప్రస్తుతం అందుబాటులో ఉన్న ద్రవీకృత సహజ వాయువు (ఎల్?ఎన్?జీ)ను తిరిగి వర్గీకరించారు. దీని ప్రకారం, ఎల్?పీజీ ఉత్పత్తి, సీఎన్?జీ, పైప్?డ్ వంట గ్యాస్? డిమాండ్?ను 100 శాతం తీర్చనున్నారు. వాణిజ్య వినియోగదారులకు 80 శాతం, ఎరువుల యూనిట్లకు 70 శాతం మేర అవసరాలు తీర్చనున్నారు. కాగా, బ్లాక్ మార్కెట్? విక్రయాలను అరికట్టేందుకు కేంద్ర ప్రభుత్వం ఇప్పటికే సిలిండర్ బుకింగ్ వ్యవధిని 21 రోజుల నుంచి 25 రోజులకు పెంచింది. చమురు సంస్థలపై నిత్యావసర సరకుల చట్టాన్ని ప్రయోగించింది. దీనితో ప్రభుత్వ ఆదేశాలను అనుసరించి ఎల్?పీజీ ఉత్పత్తిని 10 శాతం మేర పెంచినట్లు రిఫైనరీలు పేర్కొన్నాయి. అక్రమ నిల్వలు, బ్లాక్ మార్కెట్? చేసి, ఎవరూ కృత్రిమ కొరత ఏర్పరచకుండా నిరోధించేందుకు పలు చర్యలు తీసుకున్నట్లు స్పష్టం చేశాయి.

# 11 కార్పొరేషన్లు, 75 మున్సిపాలిటీలకు ప్రత్యేక అధికారుల నియామకం

ఇప్పటికే స్పెషల్ ఆఫీసర్ పాలన అమల్లో ఉన్న కాకినాడ మున్సిపల్ కార్పొరేషన్ కు మరో 6 నెలలు పొడిగించింది. కాకినాడకు ఈనెల 16 నుంచి పొడిగింపు వర్తిస్తుంది. ప్రత్యేక అధికారుల పాలనపై పురపాలక, పట్టణాభివృద్ధిశాఖ ముఖ్యకార్యదర్శి సురేశ్ కుమార్ నోటిఫికేషన్ జారీ చేశారు. 11 మున్సిపల్ కార్యాలయాల్లో: రాష్ట్రవ్యాప్తంగా పట్టణ ప్రాంతాల్లోని 86 స్థానిక సంస్థల్లో ప్రత్యేక అధికారుల పాలన విధిస్తూ రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ఇందులో భాగంగా 11 మున్సిపల్ కార్పొరేషన్లు, 75 మున్సిపాలిటీ, నగర పంచాయతీల్లో ప్రత్యేక అధికారులను నియమిస్తూ ఆదేశాలు జారీ చేసింది. ఈరోజు నుంచి 6 నెలల పాటు లేదా ప్రజాప్రతినిధులు ఎన్నికయ్యే వరకు ప్రత్యేక అధికారుల పాలన కొనసాగనుంది.

విజయనగరం, విశాఖపట్నం, మచిలీపట్నం, విజయవాడ, గుంటూరు, ఒంగోలు, చిత్తూరు, తిరుపతి, అనంతపురం, కడప, కర్నూలు మున్సిపల్ కార్పొరేషన్లలో ప్రత్యేక అధికారుల పాలన అమల్లోకి వచ్చింది. ఇవాళ్టి నుంచి స్థానిక కలెక్టర్లు ప్రత్యేక అధికారులుగా వ్యవహరించనున్నారు.

నోటిఫికేషన్ జారీ: వీటితోపాటు ఇప్పటికే కాకినాడ మున్సిపల్ కార్పొరేషన్‌కు స్పెషల్ ఆఫీసర్ పాలన అమల్లో ఉండగా అక్కడ మరో 6 నెలలు పొడిగించారు. ప్రస్తుతం కాకినాడ మున్సిపల్ కార్పొరేషన్?కు స్పెషల్ ఆఫీసర్?గా కలెక్టర్ వ్యవహరిస్తున్నారు.

ఆ మున్సిపాలిటీలకు స్పెషల్ గ్రేడ్: మరో రెండు మున్సిపాలిటీల హోదా పెంచుతూ తాజాగా రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. పెద్దాపురం, జగ్గయ్యపేట మునిసిపాలిటీల హోదాను గ్రేడ్ 2 నుంచి స్పెషల్ గ్రేడ్ కు పెంచింది. 2022 నుంచి ఏటా ఆదాయం పెరగడం, వ్యయాలు సంతృప్తికరంగా ఉండటంతో సంతృప్తి వ్యక్తం చేసిన ప్రభుత్వం హోదా పెంచుతూ ఆదేశాలు జారీ చేసింది. ఈ మేరకు విడివిడిగా నోటిఫికేషన్లు జారీ చేసింది. తదుపరి చర్యలు తీసుకోవాలని మున్సిపల్ శాఖ కమిషనర్?ను ఆదేశించింది.

ప్రాంతాల వారీగా పాలన వివరాలు: ఇచ్ఛాపురం, పలాస కాశీబుగ్గ, బొబ్బిలి, నెల్లిమర్ల, పాలకొండ, పార్వతీపురం, సాలూరు, యలమంచిలి, నర్సీపట్నం, పెద్దాపురం, తుని, ఏలేశ్వరం, సామర్లకోట, పిఠాపురం, గొల్లప్రోలు, అమలాపురం, రామచంద్రాపురం, మండపేటల్లో ప్రత్యేక అధికారుల పాలన విధించారు. అదే విధంగా ముమ్మిడివరం, కొవ్వూరు, నిడదవోలు, నర్సాపూర్, నూజివీడు, జంగారెడ్డిగూడెం,పెడన, ఉయ్యూరులో ప్రత్యేక అధికారుల పాలన అమల్లోకి వచ్చింది.

వీటితో పాటు నందిగామ, తిరువూరు, తెనాలి, రేపల్లె, చీరాల, పిడుగురాళ్ల, మాచర్ల, సత్తెనపల్లి, చిలకలూరిపేట, వినుకొండ, అద్దంకి, చీమకుర్తి, మార్కాపూర్, గిద్దలూరు, కనిగిరి, ఆత్మకూరు(ఎన్), వెంకటగిరి, సూళ్లూరుపేట, నాయుడుపేట, పుత్తూర్, పుంగనూర్, పలమనేరు, నగరి, రాయదుర్గ్, కళ్యాణదుర్గం, తాడిపత్రి, గుంతకల్, గుత్తి, ధర్మవరం, హిందూపూర్, మడకశిరలో ప్రత్యేక అధికారులను నియమించారు.

పాలనా పరంగా సరళీకృతం చేసేలా: అదే విధంగా కదిరి, పుట్టపర్తి, ప్రొద్దుటూరు, పులివెందుల, జమ్మలమడుగు, బద్వేల్, మైదుకూర్, యర్రగుంట్ల మున్సిపాలిటీల్లో సైతం ప్రజాప్రతినిధుల పాలన ముగిసింది. ఇక మదనపల్లి, రాయచోటి, నంద్యాల, ఆళ్లగడ్డ, డోన్, ఆత్మకూర్ (కె), నందికొట్కూర్, గూడూర్( కె)లో, ఆదోని, ఎమ్మిగనూర్?లలో ప్రత్యేక అధికారుల పాలన విధిస్తూ ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. గ్రేడ్ 1, 2, 3 మున్సిపాల్టీలకు పరిస్థితిని బట్టి జాయింట్ కలెక్టర్లు, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు, ఆర్డీవోలను ఇన్?చార్జ్?లుగా నియమించారు.

ప్రజలకు పరిపాలనాపరంగా ఎక్కడా ఏ విధమైన సమస్యలు తలెత్తకుండా తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశాల్లో ప్రభుత్వం స్పష్టం చేసింది. తదనుగుణంగా చర్యలు తీసుకోవాలని పురపాలక పట్టణాభివృద్ధిశాఖ కమిషనర్ అండ్ డైరెక్టర్?కు రాష్ట్రప్రభుత్వం ఆదేశించింది. ఈ మేరకు పురపాలక పట్టణాభివృద్ధి శాఖ ముఖ్యకార్యదర్శి కె సురేశ్ కుమార్ నోటిఫికేషన్ విడుదల చేశారు.

# ఇండిగో సీఈఓ రాజీనామా

ఇండిగో జజూా పీటర్ ఎల్బర్స్ మంగళవారం తన పదవికి రాజీనామా చేశారు. గతేడాది డిసెంబర్‌లో ఇండిగో సంక్షోభం ఎదురైంది. ఇండిగో దారుణమైన ఆపరేషనల్ ఫెయిల్యూర్ తర్వాత కేంద్రం ఇండిగోపై కన్నెర్ర చేసింది. ఆ సమయంలోనే సీఈఓ రాజీనామాను పౌరవిమానయాన శాఖ కోరింది. ఈ నేపథ్యంలోనే తాజాగా పీటర్ ఎల్బర్స్ రాజీనామా చేశారు. రాజీనామా తర్వాత, రాహుల్ భాటియా తాత్కాలికంగా కంపెనీ నిర్వహణ బాధ్యతలు చేపట్టారు. మేనేజింగ్ డైరెక్టర్‌గా పనిచేస్తున్న భాటియా తదుపరి ఏర్పాట్లు జరిగే వరకు కంపెనీ వ్యవహారాలను పర్యవేక్షిస్తారని ఎయిర్‌లైన్ ధృవీకరించింది. గతేడాది డిసెంబర్ 3-5 తేదీల మధ్య ఏకంగా 2507 విమానాలను ఇండిగో క్యాన్సిల్ చేసింది, 1852 సర్వీసుల్ని ఆలస్యం మచేసింది. దీని వల్ల దేశవ్యాప్తంగా 3 లక్షల మంది ప్రయాణికులు ప్రభావితమయ్యారు. పైలట్స్ ఖీఋూ నిబంధనలను అమలు చేయడానికి సిద్ధంగా లేకపోవడంతో ఈ సమస్య తలెత్తింది. ఈ పరిణామాల తర్వాత ఇండిగో షెడ్యూల్‌ను 10 శాతం తగ్గించింది. డీజీసీఏ జనవరి 17, 2026న, రూ.22 కోట్లకు పైగా జరిమానాలు విధించింది. ఎల్బర్స్‌తో పాటు మరో ఇద్దరు సీనియర్ ఎగ్జిక్యూటివ్స్‌కు వార్నింగ్ ఇచ్చింది. సేవల మెరుగుదల నిర్ధారించడానికి రూ. 50 కోట్ల బ్యాంక్ గ్యారెంటీ అందించాలని ఎయిర్‌లైన్‌ను ఆదేశించింది.

# కోవిడ్ వ్యాక్సిన్ సైడ్ ఎఫెక్ట్స్

కరోనా మహమ్మారి.. ఈ పేరు వింటేనే గుండెలు గుభేలుమంటుంటాయి. ప్రపంచానికి సంకెళ్లు పడినట్లుగా కరోనా విశ్వరూపం చూపింది. వేలాది మంది ప్రాణాలు పోగొట్టుకున్నారు. వందలాది మంది అనారోగ్యానికి గురయ్యారు. కోవిడ్ నుంచి విముక్తి కోసం ప్రపంచ దేశాలు వ్యాక్సిన్ తయరీకి కృషి చేసి చివరకు వ్యాక్సిన్ ను అందుబాటులోకి తీసుకొచ్చాయి. భారత్ లో కోవాక్సిన్, కోవిషీల్డ్ వ్యాక్సిన్ ను అందించిన విషయం తెలిసిందే. అయితే ఈ వ్యాక్సిన్ల ప్రభావంతో పలువురు ప్రాణాలు కోల్పోయినట్లు ఆరోపణలు ఉన్నాయి. బాధిత కుటుంబాలు కోర్టులను ఆశ్రయించాయి. ఈ నేపథ్యంలో భారత అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు కీలక తీర్పు ఇచ్చింది. సుప్రీం కోర్టు మార్చి 10, 2026న కోవిడ్-19 వ్యాక్సిన్ (కోవిషీల్డ్, కోవాక్సిన్ వంటివి) తీసుకున్న తర్వాత తీవ్రమైన సైడ్ ఎఫెక్ట్స్ వల్ల ఆరోగ్య సమస్యలు ఎదుర్కొన్నవారు లేదా మరణించినవారి కుటుంబాలకు కాంపెన్సేషన్ (పరిహారం) ఇవ్వడానికి 'నో-ఫాల్ట్' పాలసీ రూపొందించాలని కేంద్ర ప్రభుత్వాన్ని ఆదేశించింది. కరోనా వ్యాక్సిన్ దుష్ప్రభావాల కారణంగా మరణించిన సందర్భంలో బాధితుడి కుటుంబానికి పరిహారం కోరుతూ దాఖలైన పిటిషన్‌ను సుప్రీంకోర్టు న్యాయమూర్తి విక్రమ్ నాథ్, న్యాయమూర్తి సందీప్ మెహతాతో కూడిన ధర్మాసనం కొట్టివేసింది.

**ప్యానెల్ ఏర్పాటుకు సుప్రీంకోర్టు నిరాకరించింది**

కోవిడ్-19 టీకా దుష్ప్రభావాలను పరిశోధించడానికి నిపుణుల ప్యానెల్ ఏర్పాటు చేయడానికి సుప్రీంకోర్టు నిర్ద్వంద్వంగా నిరాకరించిందని గమనించాలి. టీకా దుష్ప్రభావాలపై పరిహార విధానాన్ని రూపొందించి, డేటాను బహిరంగంగా ప్రకటించాలని కేంద్ర ప్రభుత్వాన్ని కూడా ఆదేశించింది. డేటాను ఒకేసారి విడుదల చేయకూడదు, కాలానుగుణంగా విడుదల చేయాలి. పిటిషన్‌ను విచారిస్తూ, బెంచ్‌లోని ఇద్దరు న్యాయమూర్తులు టీకా దుష్ప్రభావాలను పర్యవేక్షించడానికి ఇప్పటికే ఉన్న వ్యవస్థ అమలులో ఉండాలని ఆదేశించారు.

**సుప్రీంకోర్టు కూడా నిర్ణయంలోని అంశాలను స్పష్టం చేసింది**

కోవిడ్-19 టీకా వల్ల కలిగే దుష్ప్రభావాలను పరిశోధించడానికి ప్రత్యేక కమిటీని ఏర్పాటు చేయవలసిన అవసరం లేదని సుప్రీంకోర్టు స్పష్టంగా ఆదేశించిందని గమనించాలి. ఒక విధానం అమలులో ఉన్నందున, వ్యక్తులు చట్టపరమైన సహాయం కోరలేరని దీని అర్థం కాదని కూడా స్పష్టం చేసింది. పరిహార విధానాన్ని రూపొందించడం అంటే కేంద్ర ప్రభుత్వం లేదా దేశంలోని మరే ఇతర అధికారం తన తప్పును అంగీకరించిందని లేదా చట్టపరమైన బాధ్యతను స్వీకరించిందని, బాధితులు కోర్టును ఆశ్రయించకుండా నిరోధించిందని అర్థం కాదు అని తెలిపింది. ఈ ఆదేశం వల్ల వ్యాక్సిన్ తీసుకుని తీవ్ర సమస్యలు ఎదుర్కొన్న వారి కుటుంబాలకు న్యాయం లభించే అవకాశం పెరిగింది.

# అన్ని ప్రాంతాల సమగ్ర అభివృద్ధి

ఈ ప్రణాళిక కింద రాష్ట్రంలోని అన్ని ప్రాంతాల సమగ్ర అభివృద్ధి కలిగించే విధంగా మూడు ప్రధాన ఎకనమిక్ రీజియన్లను ఏర్పాటు చేయడంపై ప్రభుత్వం దృష్టి పెట్టింది. అయితే ఇప్పటికే విశాఖపట్నం ఎకనమిక్ రీజియన్‌గా ప్రకటించిన రాష్ట్రం మరో రెండు రీజియన్లను ప్రకటించి వాటికి సీఈవోలను కూడా నియమించింది.

విశాఖపట్నం మొదటి రీజియన్: రాష్ట్రంలోని అన్ని ప్రాంతాల సమ్మిళత అభివృద్ధి లక్ష్యంతోనే ప్రభుత్వం ముందడుగు వేసింది. ఈ నేపథ్యంలో ఎకనమిక్ రీజియన్లూ ఏర్పాటు చేసింది. విజన్ స్వర్ణాంధ్ర-2027 లక్ష్య సాధనలో భాగంగా రాష్ట్రంలోని 3 ప్రాంతాలను గ్లోబల్ ఎకనమిక్ హబ్?లుగా తీర్చిదిద్దనుంది. అయితే ఇప్పటికే విశాఖపట్నం ఎకనమిక్ రీజియన్‌ను నీతి ఆయోగ్ సహకారంతో ఏర్పాటు చేసి, 2025 నవంబర్ 13న ఆంధ్రప్రదేశ్ సీఎం చంద్రబాబు నాయుడు ఆ రీజియన్‌ను అధికారికంగా ప్రారంభించారు. విశాఖ ఎకనమిక్ రీజియన్ ఏర్పాటుతో రాష్ట్రంలోని ఉత్తర ఆంధ్ర ప్రాంతానికి ఆర్థిక వృద్ధికి కొత్త దారులు తెరుచుకున్నాయి. ఈ రీజియన్?కు రూ.500 కోట్లు బడ్జెట్?లో కేటాయించింది.

మరో రెండు ఎకనమిక్ రీజియన్లు: తాజాగా, రాష్ట్ర ప్రభుత్వం మరో రెండు ఎకనమిక్ రీజియన్లు ప్రకటించింది. అమరావతి ఎకనమిక్ రీజియన్ , తిరుపతి ఎకనమిక్ రీజియన్?లను ఏర్పాటు చేసింది. ఈ రెండు రీజియన్ల ద్వారా రాష్ట్రంలోని మధ్య , దక్షిణ ఆంధ్ర ప్రాంతాల సమగ్ర అభివృద్ధికి దోహదం చేయాలని ఉద్దేశించింది.

రెండు జోన్లకు 9 జిల్లాలతో: అమరావతి ఎకనమిక్ రీజియన్ 9 జిల్లాలతో ఏర్పాటు చేసింది. ఈ జిల్లాలు: ఎన్టీఆర్, కృష్ణా, ఏలూరు, గుంటూరు, పశ్చిమ గోదావరి, ప్రకాశం, పల్నాడు, బాపట్ల, మార్కాపురం. ఈ రీజియన్ సుమారు 44,962 చదరపు కిలోమీటర్ల విస్తీర్ణాన్ని కలిగి ఉంది. అమరావతి ఎకనమిక్ రీజియన్ సీఈఓగా పురపాలక పట్టణాభివృద్ధి శాఖ ముఖ్య కార్యదర్శి ఎస్. సురేశ్ కుమార్?ను నియమించారు.

తిరుపతి ఎకనమిక్ రీజియన్ కూడా 9 జిల్లాలతో ఏర్పాటైంది. ఈ జిల్లాలు: తిరుపతి, ుూూ= నెల్లూరు, అనంతపురం,ొా= కడప, శ్రీ సత్యసాయి, కర్నూలు, చిత్తూరు, నంద్యాల, అన్నమయ్య. తిరుపతి ఎకనమిక్ రీజియన్ సీఈఓగా ఎక్సైజ్ శాఖ ముఖ్య కార్యదర్శి ముఖేష్ కుమార్ మీనాను ప్రభుత్వం నియమించింది.

మూడు ప్రాంతాలకు ప్రత్యేకంగా ప్రాంతీయ మండళ్లు: ఈ ఎకనమిక్ రీజియన్ల సీఈఓలకు ప్రభుత్వం ముఖ్యంగా ప్రాంతీయ మాస్టర్ ప్లాన్‌ల అమలు, సమన్వయం , పర్యవేక్షణ బాధ్యతలను అప్పగించింది. ప్రాంతాల్లో పెట్టుబడులను ఆకర్షించడం, మౌలిక సదుపాయాల అభివృద్ధిని వేగవంతం చేయడం, సంస్థాగత భాగస్వామ్యాల సౌకర్యాన్ని పెంచడం వంటివి ముఖ్య కర్తవ్యాలుగా పేర్కొన్నారు. ఇందుకోసం, ఇప్పటికే మూడు ప్రాంతాలకు ప్రత్యేకంగా ప్రాంతీయ మండళ్లు కూడా ఏర్పాటు అయ్యాయి. ఈ మండళ్లు ఎకనమిక్ రీజియన్ల మధ్య సమన్వయాన్ని, సమగ్ర అభివృద్ధిని సమర్థవంతంగా చేపట్టేందుకు కీలక పాత్ర పోషిస్తాయి.

ప్లానింగ్ శాఖ కార్యదర్శి ఆదేశాల మేరకు: ఈ విధంగా, స్వర్ణాంధ్ర 2047 ప్రణాళిక కింద రాష్ట్ర ప్రభుత్వం అన్ని ప్రాంతాలకు సమానంగా, సమగ్ర అభివృద్ధిని కల్పిస్తూ, పెట్టుబడులను రప్పించడం, మౌలిక సదుపాయాలను మెరుగుపరచడం ద్వారా ఆంధ్రప్రదేశ్‌ను ఒక శక్తివంతమైన, సుసంపన్న రాష్ట్రంగా తీర్చిదిద్దేందుకు ప్రణాళికాబద్ధంగా అడుగులు తీసుకుంటోంది. ప్లానింగ్ శాఖ కార్యదర్శి పీయూష్ కుమార్ ఆదేశాల మేరకు ఈ చర్యలు జారీ చేశారు. ఈ చర్యల ద్వారా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని అన్ని ప్రాంతాల ఆర్థిక ప్రగతి, మౌలిక సదుపాయాల అభివృద్ధి, నూతన పెట్టుబడుల ప్రవాహం పెరిగి, 2047 నాటికి రాష్ట్రం స్వర్ణాంధ్రప్రదేశ్‌గా ఎదగడం సాధ్యం అయ్యే దిశగా ప్రభుత్వం కృషి చేస్తోంది.

# ఆఫ్ఘనిస్థాన్‌లో పాక్ దాడులు అన్యాయం

## యూఎన్ వేదికగా ఖండించిన భారత్




ఆఫ్ఘనిస్థాన్‌లో పాకిస్థాన్ వైమానిక దాడులను భారత్ ఖండించింది. ఐక్యరాజ్యసమితి జనరల్ అసెంబ్లీలో భారత ప్రతినిధి పర్వతనేని హరీశ్ ప్రసంగించారు. ఈ సందర్భంగా ఇటీవల ఆఫ్ఘనిస్థాన్-పాకిస్థాన్ మధ్య జరిగిన సంఘర్షణలను గురించి ప్రస్తావించారు. రెండు దేశాల మధ్య సరిహద్దు ఘర్షణలు ఎక్కువ అవుతున్నాయని తెలిపారు. ఆఫ్ఘనిస్థాన్‌పై వైమానిక దాడులను భారత్ తీవ్రంగా ఖండిస్తోందన్నారు. ఇవి అంతర్జాతీయ చట్టాలతో పాటు ఆ దేశ సార్వభౌమాధికారాన్ని ఉల్లంఘించడమేనని పేర్కొన్నారు. ఇరు దేశాలు సంయమనం పాటించాలని పలు దేశాలు కోరాయని.. అయినప్పటికీ పాక్- అఫ్ఘనిస్థాన్ మధ్య ఘర్షణలు కొనసాగుతున్నాయని తెలిపారు. సరిహద్దుల్లో జరిగే ఘర్షణలు కారణంగా పౌరులు ప్రాణాలు కోల్పోతున్నారని ఆందోళన వ్యక్తంచేశారు. అంతర్జాతీయ మానవతా వాదం, అంతర్జాతీయ చట్టాలను బాధ్యతాయుతంగా పాటించాలని విజ్ఞప్తి చేశారు. కాబూల్‌లోని తాలిబన్ ప్రభుత్వం టీటీపీకి ఆశ్రయం కల్పిస్తోందని పాకిస్థాన్ పదే పదే ఆరోపిస్తోంది. ఆఫ్ఘన్ అధికారులు ఈ ఆరోపణను ఖండిస్తున్నారు. ఆగస్టు 2021లో తాలిబన్లు తిరిగి అధికారంలోకి వచ్చినప్పటి నుంచి పాకిస్థాన్ లోపల టీటీపీ దాడులను ముమ్మరం చేసింది.

# ఈ నెల 13న రైతుల ఖాతాల్లోకి పీఎం కిసాన్ నిధులు

రైతులకు పెట్టుబడి సాయం అందించేందుకు కేంద్రం అమలు చేస్తున్న పీఎం -- కిసాన్ నిధులు మార్చి 13న విడుదల కానున్నాయి. ఈ పథకం కింద 22వ విడత నిధులను ప్రధానమంత్రి నరేంద్ర మోదీ విడుదల చేయనున్నారు. దేశవ్యాప్తంగా 9.32 కోట్ల మంది రైతుల ఖాతాల్లో రూ.2 వేల చొప్పున జమ కానున్నాయి. ప్రధాని మోదీ.. అస్సాంలోని గువాహటి వేదికగా నిర్వహించే కార్యక్రమంలో పీఎం కిసాన్ నిధులను విడుదల చేయనున్నట్లు కేంద్ర వ్యవసాయశాఖ ఉన్నతాధికారి ఒకరు వెల్లడించారు. పీఎం-కిసాన్ పథకాన్ని 2019లో మోదీ సర్కారు ప్రారంభించింది. ఏటా మూడు దఫాలుగా రూ.2 వేలు చొప్పున మొత్తం రూ.6 వేలు రైతుల ఖాతాల్లో వేస్తారు. ఈ దఫా కోసం మొత్తం రూ.19 వేల కోట్ల నిధులను కేటాయించారు.



# చికెన్ ఫాక్స్ సోకకుండా ముందస్తు హోమియో మందులు పంపిణీ.

-వాకాడు ముస్లిం ప్రాథమిక పాఠశాలలో హోమియో మందులు పంపిణీ చేసిన ఎం.వి.రావు ఫౌండేషన్.

వాకాడు మార్చ్ 10.

మండల కేంద్రమైన వాకాడులోని ముస్లిం వీధిలో ఉన్న ఎం.పి ప్రాథమిక పాఠశాలలో మంగళవారం కోట మండలం చెందోడు గ్రామానికి చెందిన ఎం వి రావు ఫౌండేషన్ నిర్వాహకులు చికెన్ ఫాక్స్ సోకకుండా ముందస్తు జాగ్రత్త చర్యల్లో భాగంగా విద్యార్థిని విద్యార్థులకు ఉపాధ్యాయులకు హోమియో మందులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎంఈఓ 1 ఆనంద్ హాజరై మాట్లాడుతూ ప్రస్తుత వేసవి సీజన్లో విద్యార్థులకు ముఖ్యంగా అమ్మవారు సోకే అవకాశం ఉన్నందున ఈ చికెన్ ఫాక్స్ సోకకుండా ముందస్తు జాగ్రత్త చర్యలో భాగంగా చిట్టేడు హోమియో వైద్యాధికారి డాక్టర్ సురేష్ సూచనల మేరకు హోమియో మందులు ఎంవి రావు ఫౌండేషన్ నిర్వాహకులు ప్రతి పాఠశాల విద్యార్థికి అందజేయడం అభినందనీయమన్నారు. ఒకే ఒక్కడులా ప్రతిరోజూ ప్రతినిత్యం సేవా కార్యక్రమాలు ఏదో ఒక గ్రామంలో చేస్తూ ప్రతి ఒక్కరికి ముఖ్యంగా నిరుపేదలకు సేవనందిస్తున్నారని ఆయన కొనియాడారు. అనంతరం ముస్లిం



పాఠశాల లోని విద్యార్థిని విద్యార్థులు అందరికీ మూడు రోజులకు సరిపడా హోమియో మందులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎం వి రావు ఫౌండేషన్ చైర్మన్ ముప్పువరపు లీలా మోహన్ కృష్ణ, కార్యదర్శి ఎం విజయలక్ష్మి, ఎంఈఓ 1 ఆనంద్, ఉపాధ్యాయులు జాలాది కిషోర్, పద్మావతి, ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు

# .జువ్వలదిన్నె ఫిషింగ్ హార్బర్ త్వరగా ప్రారంభించాలి

- రాజ్యసభలో బీద మస్తాన్ రావు యాదవ్

బోగోలు : విజ్ఞాన్ దినపత్రిక న్యూస్

ఎస్పీఎస్ నెల్లూరు జిల్లాలో నిర్మించిన జువ్వలదిన్నె ఫిషింగ్ హార్బర్ను త్వరితగతిన ప్రారంభించాలని రాజ్యసభ సభ్యులు శ్రీ బీద మస్తాన్ రావు యాదవ్ రాజ్యసభలో ప్రశ్నించారు. రాజ్యసభలో అడిగిన ప్రశ్నకు కేంద్ర పోర్టులు, షిప్పింగ్ మరియు జలమార్గాల మంత్రి శ్రీ సర్బానంద సోనోవాల్ సమాధానం ఇస్తూ, జువ్వలదిన్నె ఫిషింగ్ హార్బర్ నిర్మాణానికి కేంద్ర ప్రభుత్వం మరియు రాష్ట్ర ప్రభుత్వం సంయుక్తంగా ?288.80 కోట్ల వ్యయంతో ఆమోదం తెలిపినట్లు తెలిపారు. ఇందులో కేంద్ర మత్స్య శాఖ మరియు పోర్టులు, షిప్పింగ్ మంత్రిత్వ శాఖలు తలా ?69.145 కోట్లు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ?150.51 కోట్లు అందించినట్లు వెల్లడించారు. హార్బర్కు సంబంధించిన ప్రభుత్వ ఆమోదం పొందిన అన్ని నిర్మాణ పనులు పూర్తయ్యాయని, మొత్తం పనుల్లో 97.98 శాతం పురోగతి సాధించబడినప్పటికీ ఇంకా కార్యకలాపాలు ప్రారంభం కాలేదని రాష్ట్ర ప్రభుత్వం తెలిపినట్లు మంత్రి తెలిపారు. హార్బర్ నిర్వహణ, సిబ్బంది నియామకం మరియు నిర్వహణ కోసం పబ్లిక్ ప్రైవేట్ పార్టనర్షిప్ (ప్రా) విధానంలో ఆపరేటర్ను ఎంపిక చేసే అవకాశాన్ని రాష్ట్ర ప్రభుత్వం పరిశీలిస్తున్నట్లు తెలిపారు. అలాగే బెర్తింగ్ మరియు వార్ఫేజ్ (దీవతీష్త్రఅఅస్త్ర ఒ ఔష్త్రుతీట్తుస్త్రవ) వినియోగ ఛార్జీలు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విధానానికి అనుగుణంగా వసూలు చేయబడతాయని మంత్రి పేర్కొన్నారు.



హార్బర్ పూర్తిస్థాయిలో పనిచేస్తే సుమారు 6,100 మంది మత్స్యకారులకు ప్రత్యక్ష మరియు పరోక్ష ఉపాధి అవకాశాలు కలుగుతాయని, సంవత్సరానికి 41,250 మెట్రిక్ టన్నుల చేపల దిగుబడి లభించి దాని విలువ సుమారు ?282.60 కోట్లు ఉంటుందని ఆంధ్రప్రదేశ్ మారిటైమ్ బోర్డు అంచనా వేసినట్లు మంత్రి తెలిపారు. హార్బర్ పూర్తిగా ప్రారంభమైన తరువాతే ఉపాధి వివరాలపై సమగ్ర అంచనా వేయబడుతుందని చెప్పారు. ఈ నేపథ్యంలో నెల్లూరు జిల్లాలోని వేలాది మంది మత్స్యకారులకు ఉపాధి కల్పించే ఈ ప్రాజెక్టును త్వరితగతిన ప్రారంభించేందుకు చర్యలు తీసుకోవాలని శ్రీ బీద మస్తాన్ రావు యాదవ్ కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వాలను కోరారు.

# విశ్రాంత ఉద్యోగులు విరాళాలు ఇవ్వడం అభినందనీయం : ఆర్డీఓ రాజశేఖర్

- రెడ్ క్రాస్ కాన్సర్ స్క్రీనింగ్ సెంటర్ నిర్మాణానికి కు విరాళాలు అందజేసిన పెన్షనర్స్ అసోసియేషన్ మరియు యం జమున

విశ్రాంత ఉద్యోగులు, పెన్షనర్లు రెడ్ క్రాస్ కు విరాళాలు అందించడం అభినందనీయమని ఆర్డీఓ యన్ రాజశేఖర్ పేర్కొన్నారు. మంగళవారం కావలి తాలూకా రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్స్ అసోసియేషన్ వారు ఒక లక్ష రూపాయలు, విశ్రాంత ఉపాధ్యాయిని, వెటరన్ క్రీడాకారిణి మొగిలిశెట్టి జమున వారి తల్లిదండ్రులు సుందరరావు, రంగమ్మల జ్ఞాపకార్థం ఒక లక్ష రూపాయలు రెడ్ క్రాస్ కాన్సర్ స్క్రీనింగ్ సెంటర్ నిర్మాణం కొరకు , పట్టణ వ్యాపార ప్రముఖులు తిరివీధి శ్రీనివాసరావు తలసేమియా డే కేర్ సెంటర్ నిర్వహణకు 10వేల రూపాయలు అందజేశారు. ఈ సందర్భంగా ఆర్డీఓ మాట్లాడుతూ, విశ్రాంత ఉద్యోగులు వారి పెన్షన్ నుండి రెడ్ క్రాస్ కాన్సర్ స్క్రీనింగ్ సెంటర్ నిర్మాణానికి, తలసేమియా డే కేర్ సెంటర్ నిర్వహణకు విరాళాలు అందించడం, సమాజం పట్ల వారి ప్రేమకు, సామాజిక బాధ్యతకు నిదర్శనమని అన్నారు. వారిని శాలువాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో



స్టేట్ గవర్నమెంట్ పెన్షనర్స్ అసోసియేషన్ గౌరవ అధ్యక్షులు ఆకుల రమణయ్య, అధ్యక్షులు పి రవికుమార్, కార్యదర్శి వి వసుంధర, కోశాధికారి వైవి నాగేశ్వరావు, అసోసియేట్ అధ్యక్షులు కల్లయ్య, తిరివీధి శ్రీనివాసరావు కుటుంబసభ్యులు, రెడ్ క్రాస్ ప్రతినిధులు డి రవిప్రకాష్, కె హరి నారప రెడ్డి, డాక్టర్ పామూరు శ్రీధర్, ఓరుగంటి వెంకటేశ్వర్లు, బెజవాడ ప్రసన్నకుమార్, యన్ ప్రణీత్, బియస్ ప్రసాద్, గాదిరెడ్డి హరనాథ్ తదితరులు పాల్గొన్నారు.

# హెచ్ పీవి వాక్సిన్ పోస్టర్ ను ఆవిష్కరించిన ఎమ్మెల్యే కావ్య...



కావలి : విజ్ఞాన్ దినపత్రిక న్యూస్

మహిళల్లో ఎక్కువగా కనిపించే గర్భాశయ ముఖ ద్వార క్యాన్సర్ నివారణకు హెచ్ పీవి వాక్సిన్ ఉపయోగపడుతుందని కావలి ఎమ్మెల్యే కావ్య క్రిష్ణారెడ్డి తెలిపారు. 14 సంవత్సరాలు నిండిన బాలికలకు, వారి ఆరోగ్య సంరక్షణకు అందించే హెచ్ పీవి వాక్సిన్ పోస్టర్ ను సోమవారం ఆయన తన కార్యాలయంలో ఆవిష్కరించారు. మార్చి 11వ తేది ఉదయం 10 గంటలకు రాజీవ్ నగర్ అర్బన్ హెల్త్ సెంటర్ లో ఈ వ్యాక్సిన్ అందించడం జరుగుతుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో రాజీవ్ నగర్ అర్బన్ హెల్త్ సెంటర్ వైద్యులు డాక్టర్ వివి మేఘ నాథ్ చౌదరి, వెంగల రావు నగర్ అర్బన్ హెల్త్ సెంటర్ వైద్యులు డాక్టర్ ఎం. మహేష్, మున్సిపల్ కమిషనర్ శ్రావణ్ కుమార్ పాల్గొన్నారు..

# నెల్లూరు జిల్లా నారా లోకేష్ పర్యటన ఖరారు...

బోగోలు : విజ్ఞాన్ దినపత్రిక న్యూస్



నెల్లూరు జిల్లాలో మంత్రి నారా లోకేష్ పర్యటన ఖరారు అయ్యింది 12వ తేదీ 11:20 గంటలకు విశాఖ నుంచి బయలుదేరి మధ్యాహ్నం 2:00 గంటలకు నెల్లూరు చేరుకుంటారు 3 గంటల వరకు మాజీ ఎమ్మెల్సీ వి. బాలసుబ్రహ్మణ్యం నివాసాన్ని సందర్శిస్తారు అనంతరం మధ్యాహ్నం 3:00 గంటలకు నెల్లూరు నుంచి బయలుదేరి సాయంత్రం 4:00 నుంచి 6:30 గంటల వరకు బోగోలు (ఎ) జువ్వలాదిన్నెలో సాగర్ డిఫెన్స్ కంపెనీ శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొంటారు

# జొన్న వాడలో ఎమ్మెల్యే చె క్యాన్సర్ నివారణ వ్యాక్సిన్ ప్రారంభం

కోవూరు /బుచ్చి /జొన్నవాడ విజ్ఞాన్ )



జొన్న వాడ పి హెచ్ సి నందు ఉచిత సర్వీకల్ క్యాన్సర్ నివారణకు వ్యాక్సిన్ ప్రారంభోత్సవముకార్యక్రమం ను కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి చే నిర్వహించడం జరుగుతుంది అని టీడీపి నేతలు అన్నారు.(బుధవారం) 9:00 గంటలకు, బుచ్చిరెడ్డిపాలెం మండలం, జొన్నవాడ పంచాయతీ నందు గల, “జొన్నవాడ పి హెచ్ సి నందు” “ఉచిత సర్వికల్ క్యాన్సర్ నివారణ వ్యాక్సిన్(హెచ్ పి వి ప్రారంభోత్సవ” కార్యక్రమంలో పాల్గొంటారు. పై కార్యక్రమం నందు తెలుగుదేశం, బిజెపి మరియు జనసేన నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయవలసిందిగా విజ్ఞప్తి. చేసారు.

# దండి మార్చ్ 2.0 పోస్టర్ ను ఆవిష్కరించిన కావలి ఎమ్మెల్యే కావ్య...



కావలి : విజ్ఞాన్ దినపత్రిక న్యూస్

మార్చి 12వ తేది ఉదయం 9 గంటలకు కావలి పట్టణంలోని బ్రిడ్జి సెంటర్ నుండి సెల్ఫీ పాయింట్ వరకు మాదకద్రవ్యాల నిర్మూలన కోసం నిర్వహించే ర్యాలీ కార్యక్రమానికి సంబందించిన దండి మార్చ్ 2.0 పోస్టర్ ను కావలి ఎమ్మెల్యే కావ్య క్రిష్ణారెడ్డి మంగళవారం ఆవిష్కరించారు.. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా విచ్చేయాలని ఎమ్మెల్యే ను నిర్వాహకులు ఆహ్వానించారు.

# ఘనంగా ఆదర్శ మహిళా పురస్కారాల ప్రదానోత్సవం



భారత అవయవ, శరీర దాతల సంఘం ఆధ్వర్యంలో మంగళవారం టౌనుహాలు ఏ.సి నందు సావిత్రిబాయి పూలే వర్ధంతి, మహిళా దినోత్సవం సందర్భంగా ప్రముఖులకు ఆదర్శ మహిళా పురస్కారాల ప్రదానోత్సవం ఘనంగా జరిగింది. ఈసందర్భంగా జి.ఎస్.టి.అసిస్టెంట్ కమీషనర్ డాక్టర్ సి.హెచ్.ఉషా కిరణ్ మాట్లాడుతూ ఈనాడు మహిళలు అన్నీ రంగాల్లో మగాళ్లకు దీటుగా రాణిస్తున్నారు. మహిళల్ని మహిళా దినోత్సవం రోజుతోపాటు ప్రతి రోజూ గౌరవించాలని కోరారు. సంస్థ ఫౌండర్ ఒ చైర్మన్ డాక్టర్ సీతా మహాలక్ష్మి మాట్లాడుతూ చరిత్రలో తొలిసారిగా నినదించిన భారతదేశపు తొలి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే 129వ వర్ధంతి సందర్భంగా మహిళా దినోత్సవంలో పాల్గొనడం ఎంతో ఆనందంగా ఉందని, ఆమెను అందరూ ఆదర్శంగా తీసుకోవాలని కోరారు. ముందుగా సావిత్రిబాయి పూలే చిత్ర పటానికి పూల మాల వేసి నివాళులర్పించారు. అనంతరం పురస్కార గ్రహీతలు డాక్టర్ లలితా షిర్డీష, రేబాల గీతారెడ్డి, వి.కనక మహాలక్ష్మి, మీసాల వజ్రమ్మ, నాగారెడ్డి విజయనిర్మల, బి.గిరిజనాగలక్ష్మి, బి.రాజేశ్వరి, బి.కల్పన, సి.హెచ్.శరణ్యారెడ్డి, అవదానం భారతి లను శాలువా, జ్ఞాపిక, ప్రశంసాపత్రం, మాల, కిరీటదారణతో ఘనంగా సత్కరించారు. ఈకార్యక్రమంలో అందే శ్రీనివాసులు, షేక్ రియాజ్ బాషా, ఎస్.వి.రమేష్ బాబు, నిర్వాహకులు మురలీమోహన్ రాజు, శివాజీ, రాచపాలెం రఘు, సుజాత, శివ పార్వతి, వల్లూరి సదాశివరావు, ఎమ్.రాజేంద్ర ప్రసాద్, చీదరాల చెన్నయ్య, రవి గోగులపల్లి తదితరులు పాల్గొన్నారు.

# సావిత్రిబాయి పూలే మహిళకు ఆదర్శ మూర్తి

-ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి



కోవూరు /మార్చి విజ్ఞాన్ ).

భారతదేశంలో తొలి మహిళా ఉపాధ్యాయురాలుగా మహిళా అభ్యున్నతి కోసం సావిత్రిబాయి పూలే చేసిన కృషి అభినందనీయం ఆమె మహిళా లు ఒక ఆదర్శ మూర్తి అని కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి అన్నారు. కోవూరు ఎమ్మెల్యే నెల్లూరు నగరం మాగుంట లేఅవుట్ లోని ఆమె నివాసంలో సావిత్రిబాయి పూలే వర్ధంతిని పురస్కరించుకొని ఆమె చిత్రపటానికి పూల మాల వేసి ఘనంగా నివాళు లర్పించారు. మహిళా విద్య కోసం సావిత్రిబాయి పూలే చేసిన కృషిని ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి కొనియాడారు. అడ్డంకులు, అవమానాలు ఎదురైనా వెనకడుగు వేయకుండా మహిళలకు విద్యను అందించిన ధీశాలిగా సావిత్రిబాయి ని అభివర్ణించారు. నేడు మహిళలు అన్ని రంగాల్లో రాణిస్తున్నారంటే దానికి సావిత్రి బాయి పూలె వేసిన పునాదులే కారణమని పేర్కొన్నారు. ఆమె ఆశయాలను ప్రతి ఒక్కరూ స్ఫూర్తిగా తీసుకొని సామాజిక సమానత్వం కోసం పాటుపడాలని ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి అన్నారు.

# విద్యుత్ షాక్ తోపూజారి కృష్ణయ్య మృతి

కోవూరు /మార్చి విజ్ఞాన్ ).

కోవూరు మండలం పరిధిలోనిపోతిరెడ్డిపాలెంలోని పెన్నా నది కరకట్ట పైనున్న శ్రీ పెన్నేశ్వర శివాలయం గుడికి పూజారిగా పనిచేస్తున్నదువ్వూరు కృష్ణయ్యవిద్యుత్ షార్ట్ సర్క్యూట్ తో మంగళవారం మృతి చెంది నట్లు స్థానికులు తెలిపారు. సమాచారం అందుకొన్న కోవూరు ఎస్సై ముత్యాలరావు కేసు నమోదు చేసి పోస్ట్ మార్టమ్ చేయించి మృత దేహాన్ని కుటుంబ సభ్యులు కు అప్పగించారు. వివరాలు ఇలాఉన్నాయి. కోవూరు రాళ్ళమిట్ట అరుంధతీయవాడకి చెందిన దువ్వూరు కృష్ణయ్య, వయసు 71 సంవత్సరాలు మంగళవారం ఉదయం 4.00 గంటల నుంచి 10 గంటల మధ్య ప్రాంతంలో తను నివాసముంటున్న రేకుల ఇంట్లో ఇనుప ఫ్యాన్ కరెంట్ వైరును ప్లగ్ లో పెట్టడం వలన ప్రమాదవశాత్తు కరెంట్ ఇనుప ఫ్యాన్ గుండా విద్యుత్ షాక్ కు గురి అయిమృతి చెందినట్లు సమాచారం., సదరు ఫ్యాన్ ను పట్టుకొవటం వలన మృతుడికి కరెంట్ షాక్ తగిలి మృతి చెందాడు కొంతసమయానికి మృతుడి కుమారుడు దువ్వూరు నరసింహా మరికొంతమందితో కలసి మృతుడు దువ్వూరు కృష్ణయ్యను కోవూరు ప్రభుత్వ హాస్పిటల్ కు తీసుకొని వెళ్ళగా, అక్కడ డాక్టర్ పరీక్షించి, కరెంట్ షాక్ తో చనిపోయినట్లుగా నిర్ధారణ చేసినట్లు తెలిసింది అనంతరం మృతుడి కుమారుడు దువ్వూరు నరసింహా, పోలీస్ లకు ఇచ్చినపిర్యాదు మేరకు కేసు నమోదుపరచడమైనదని పోలీస్ లు తెలిపారు.

# మాజీ సీఎం జగన్ ను మర్యాద పూర్వకంగా కలిసిన రాష్ట్ర దివ్యాంగుల నేత ఆవుల నాగేంద్ర

కోవూరు / తాడేపల్లి/మార్చి /విజ్ఞాన్ ). తాడేపల్లికేంద్ర కార్యాలయంలో వై ఎస్ ఆర్ సి పి జన హృదయ నేత, మాజీ ముఖ్యమంత్రి, వై ఎస్ జగన్మోహన్ రెడ్డి ని దివ్యాంగుల విభాగం రాష్ట్ర అధ్యక్షులు పులిపాటి దుర్గారెడ్డి చొరవతో దివ్యాంగుల విభాగం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ఆవుల నాగేంద్ర మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది. ఈ సందర్భంగా నాగేంద్ర మాట్లాడుతూ మాజీ సీఎం జగన్ ప్రతి పక్షములో ఉన్నపటికీ ప్రజల తో నాయకులు తో ఎంతో ఆప్యాయత తో పలకరించడం. పట్ల ఆయన మంచిని ఎవరు మరిచి పోలేరని నాగేంద్ర జగన్ ను కొనియాడారు. జగనన్న ఎంతో ఆప్యాయతతో నాగేంద్ర అన్న బాగున్నావా? అనే పలక రింపుకు తాను చలించి పోయానని అన్నారు. జాగ్రత్తగా దివ్యాంగుల సమాజాన్ని నడిపించాలన్నఅనడంతో మనసు చాలా చాలా బాధ్యతతో కూడిన వ్యవహారం నా భుజస్కందాల పైన ఉందనిభావించాను పార్టీ బలోపేతం కొరకు తమ వంతు బాధ్యత తో పని చెయ్యాలనే



దృఢ సంకల్పం పుట్టుకు వచ్చిందని అన్నారు. మరింత రెట్టింపు ఉత్సాహంతో పనిచేయాలనే భరోసా కలిగించారని అన్నారు తాము జగనన్న. ఆనందోత్సాహాల నడుమ ధన్యవాదాలు తెలియజేయడం జరిగిందని నాగేంద్ర చెప్పారు.

# రైతన్నల పాలిట పెద్దన్న ముఖ్యమంత్రి చంద్రన్న

**– విడవలూరు మండల కేంద్రంలో ధాన్య సేకరణ కేంద్రం ప్రారంభం.**
**– మండల వ్యాప్తంగా 20 వేల 200 ఎకరాలలో వరి సాగు 65 వేల మెట్రిక్ టన్నుల దిగుబడి వస్తుందని అంచనా.**
**– ధాన్యం విక్రయాల్లో ఏవైనా సమస్యలుంటే 1967 టోల్ ఫ్రీ నంబర్‌తో కంట్రోల్ రూమ్ కాల్ చేయండి.**
**– రైతులు పంటను కల్లం వద్దే అమ్ముకునే సరికొత్త వ్యవస్థ తీసుకొచ్చింది కూటమి ప్రభుత్వం.**
**– రైతు సమస్యలపై అవగాహన వున్న నాయకుడు దివంగత మాతూరు శ్రీనివాసులు రెడ్డి.**
**– పట్టాదార్ పాస్ పుస్తకాలు మరియు భూసార పరీక్ష పత్రాల పంపిణి.**
**– ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి.**



కోవూరు /విడవలూరు మార్చి విజ్ఞాన్ ) రైతుల కష్టానికి తగిన గిట్టుబాటు ధర దక్కాలన్నదే కూటమి ప్రభుత్వ మొదటి ప్రాధాన్యత అని ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి అన్నారు.విడవలూరు మండల కేంద్రంలో ధాన్య సేకరణ కేంద్రం ప్రారంభోత్సవం సందర్భంగా ఆమె మాట్లాడుతూ తాను రైతునే అయినప్పటికీ వ్యవసాయ సంబంధ బాధ్యతలన్నీ ఎంపి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి చూస్తారని తనకు రైతు సమస్యలపై అవగాహన కల్పించింది దివంగత మాతూరు శ్రీనివాసులు రెడ్డియే అన్నారు . గత సంవత్సరం రబి, ముఖమంత్రి చంద్రబాబు నాయుడు రైతుల పాలిట పెద్దన్నలా రైతు సంక్షేమ పాలన అందిస్తున్నారని ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి కొనియాడారు. కూటమి ప్రభుత్వం అధికారంలోనికి వచ్చాక అస్తిత్వం కోల్పోయిన సాగునీటి సంఘాల ఏర్పాటు, సాగునీటి కాలువల పూడికతీత లాంటి చర్యలు రైతులకు ఎంతో ఉపయోగ పడ్డాయనన్నారు. రైతులు ధాన్య ఆరబెట్టుకునేందుకు ప్రతి మండలానికి ఒక కళ్ళం ఏర్పాటు చేస్తున్నామని కల్లాల ద్వారా తేమ శాతం లాంటి సమస్యలకు పరిష్కారం దొరుకుతుందనన్నారు. రైతులు ఎదుర్కుంటున్న తేమ శాతం సమస్యను కలెక్టర్ హిమాన్ను శుక్లా ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తున్నట్టు వివరించారు. ఈ నెల 13 వ తేది అన్నదాత సుఖీభవ తాలూకు ఆర్థిక సహాయం అందనున్న నేపథ్యంలో ప్రతి రైతు సమీప రైతు భరోసా కేంద్రాలకు వెళ్లి ఫార్మర్ ఐడి లు చెక్ చేసుకోవాలని పేర్లు లేకుంటే వెంటనే పేర్లు నమోదు చేసుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా పట్టాదార్ పాస్ పుస్తకాలు మరియు భూసార పరీక్షా పత్రాలను ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి రైతులకు అందచేశారు. అనంతరం కొడవలూరు గ్రామ పంచాయతీకి సంబంధించి 28 చెత్త తరలించే రిక్షాల ప్రారంభోత్సవంతో పాటు పారిశుధ్య కార్మికులకు 168 డస్ట్ బిన్స్ అందచేశారు. ప్రతి ఒక్కరు పరిసరాల పరిశుభ్రతలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వ్యవసాయ అధికారిణి అనిత తో పాటు మండల నాయకులు ప్రభత్వ రైతు సంక్షేమ విధానాలపై ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో మండలం తహసీల్దార్ చంద్ర శేఖర్ ఎంపీడీఓ నగేష్ కుమారి. సొసైటీ అధికారులు,టీడీపి మండలం అధ్యక్షులుఏటూరు హరి రెడ్డి, మాజీ సర్పంచ్. చౌక చర్ల చెరువు సాగునీటి ఉపాధ్యక్షులు సమాధి శ్రీనివాసులు, మాజీ కోవూరు ఏ ఏం సి చైర్మెన్ పూండ్ల అచ్యుత్ రెడ్డి, పి ఏ సి ఎస్ అధ్యక్షులు మాతూరు పురందర్ రెడ్డిబాషా యూత్ ఫౌండేషన్ చైర్మెన్ వనమాల జనార్ధన్ రావు. మత్స్య కార నేత కటారి సుబ్రహ్మణ్యంటీడీపి సీనియర్ నేత బెజవాడ వంశీ కృష్ణ రెడ్డిమండలం ,,రైతులు మరియు విడవలూరు మండల తెలుగుదేశం మరియు కూటమి పార్టీల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## వరి సాగు వల్ల ఆర్థిక ఉపయోగం లువిద్యార్థులుకు వివరిస్తున్న అధ్యాపకులు.



/కోవూరు /విడవలూరు మార్చి విజ్ఞాన్ ), విడవలూరు మండలకేంద్రం ములో ఉన్న పి ఆర్ ఆర్ ఒవి ఎస్ ప్రభుత్వడిగ్రీ కళాశాల విద్యార్థుల కు వ్యవసాయం పై అవగాహన కార్యక్రమం ను ఆర్థిక శాస్త్రఅధ్యాపకులు ఇంచార్జి ఏ వి ప్రసాద్ ఫీల్డ్ లో వివరించారు. ఈ సందర్భంగా, పార్లపల్లి, మోడే గుంట, గ్రామాలలో పంటకు వచ్చిన వాటిని చూపించి ఆర్థిక పరిస్థితి ఎలాంటి ప్రభావం ఉంటుందని వివరించారు. ప్రాక్టికల్ గా సిద్ధాంతజ్ఞానాన్ని సూచించారు ఈ కార్యక్రమం లో విద్యార్థిని విద్యార్థులు ఉన్నారు.

# విపిఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో 12 లక్షలతో కొడవలూరులో షాది మంజిల్ పునరుద్ధరణ

**– వివాహాది శుభకార్యాల సందర్భంగా ఫంక్షన్ హాల్స్ ఖర్చులు భరించలేని ?పేద ముస్లిం కుటుంబాలపై ఆర్థిక భారం తగ్గుతుంది.**
**– కూటమి ప్రభుత్వ పాలనలో మైనారిటీ సంక్షేమానికి పెద్దపీట.**
**– 2025-26 ఆర్థిక సంవత్సరంలో ముస్లిం మైనారిటీల సంక్షేమం కోసం బడ్జెట్లో 5 వేల 434 కోట్లు.**
**– కూటమి ప్రభత్వ పాలనలో మసీదులలో ఇమామ్‌లకు నెలకు 10 వేలు మౌజన్‌లకు 5 వేల రూపాయల చొప్పున గౌరవ వేతనాలను అందిస్తున్నాం.**
**– మెరుగైన పారిశుధ్య నిర్వహణ కోసం స్వచ్ఛ రథం ప్రారంభం.**
**– కొడవలూరులో వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి.**



కోవూరు /కొడవలూరుమార్చి విజ్ఞాన్ ) కొడవలూరు మండల కేంద్రంలో 12 లక్షల రూపాయల వ్యయంతో విపిఆర్ ఫౌండేషన్ ద్వారా షాదీ మంజిల్ పునరుద్ధరణ పనులు పూర్తి చేసి ప్రారంభించుకోవడం సంతోషంగా ఉందని కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డిఅన్నారు. మంగళవారం కొడవలూరులో షాదిమంజిల్ ప్రారంభోత్సవం సందర్భంగా ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి మాట్లాడుతూ వివాహాది శుభకార్యాల సందర్భంగా ఫంక్షన్ హాల్స్ ఖర్చులు భరించలేని పేద, మధ్య తరగతి ముస్లిం సోదరుల అవసరాలను గుర్తించి ఎంపి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి సహకారంతో ఈ షాధీ మంజిల్ ఆధునీకరించామన్నారు. కూటమి ప్రభుత్వం మైనారిటీల సంక్షేమానికి పెద్దపీట వేస్తుందని 2025-26 ఆర్థిక సంవత్సరంలో ముస్లిం మైనారిటీల అభివృద్ధి కోసం బడ్జెట్లో 5 వేల 434 కోట్లు కేటాయించిన విషయాన్ని ఈ సందర్భంగా ఆమె గుర్తు చేశారు. ముస్లిం మైనార్టీల స్వయం ఉపాధి కోసం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు 173 కోట్ల 57 లక్షల రూపాయలు కేటాయించారని ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి పేర్కొన్నారు. కూటమి ప్రభత్వ పాలనలో మసీదులలో ఇమామ్‌లకు నెలకు 10 వేలు మౌజన్‌లకు 5 వేల రూపాయల చొప్పున గౌరవ వేతనాలను అందిస్తున్న విషయాన్ని ఆమె ఈ సందర్భంగా ప్రస్తావించారు.అనంతరం స్థానిక స్థానిక ముస్లిం యువకులు నిర్వహిస్తున్న స్వక్షంద సంస్థ ద్వారా చేపట్టిన రైస్ బ్యాగ్ పంపిణి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రవేశ పెట్టిన పి4 విధానం ద్వారా సంపన్నులు నిరుపేదల నిరుపేదలకు సహాయం అందించడం స్వక్షంద సేవ లాంటిదేనన్నారు. ప్రజాహిత కార్యకమాలు చేసున్న యువతను ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి అభినందించారు. ఈ సందర్భంగా కొడవలూరు పంచాయతీకి చెందిన చెత్త తరలించే స్వక్ష రధాన్ని ప్రారంభించారు. గ్రామీణ ప్రాంతాలలో మెరుగైన పారిశుధ్య నిర్వహణలో పారిశుధ్య సిబ్బందితో ప్రజలు సహకరించాలని సూచించారు ఇళ్లల్లోని వ్యర్ధాలు వీధుల్లో పారేయకుండా స్వక్ష రధ సిబ్బందికి అందచేసి పరిసరాల పరిశుభ్రతలో భాగస్వాములు కావాలని కోరారు. ప్రభుత్వం ప్రభుత్వం త్వరలో ప్రతి గ్రామానికి చెత్త తరలించే స్వచ్ఛ రథాలు అందచేయనుందని ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి వెల్లడించారు. ఈ కార్యక్రమంలోరాష్ట్ర టీడీపి ఆర్గనై?జింగ్ కార్యదర్శి జి వి ఎన్ శేఖర్ రెడ్డి. టీడీపి అధ్యక్షులు. నాపా వెంకటేశ్వర్లు నాయుడు, టీడీపి నేతలు మంది పాటి ప్రవీణ్ కుమార్ రెడ్డి, ముస్లీమ్ మైనారిటీ నాయకులు కొడవలూరు మండల తెలుగుదేశం మరియు కూటమి పార్టీల నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ధన దాహం

మనిషి జీవితం ఎప్పుడూ
ఒకేలా ఉండదు కదా!
ధనం, అధికారం ఉన్నప్పుడు
గర్వం అనేది మితి మీరకూడదు
నువ్వు కష్టాల్లో ఉన్నప్పుడు
లోలోపల కుంగిపోకూడదు
ఎవ్వరినీ తక్కువగా చూడకూడదు
కాలం ఎవ్వరినైనా మార్చగలదు
నీకు తెలియకుండానే
ఓడలు బళ్ళు అవుతాయి

మనిషి కుటుంబం కోసం
కొన్నికోట్లు సంపాదించినా
చేనిపోయిన తర్వాత
శూన్యాన్ని ఇంటి ముందు
కొన్ని గంటలే ఉంచుతారు
మనిషి సమాజం కోసం
ఏదైనా ఉపయోగపడే
పని చేస్తేనే చాలులే.



**రచన : కె.మురళీమోహన్ రాజు**
**నెల్లూరు.**
**చరవాణి : 9866179385**

# నెల్లూరు విద్యార్థిని 'జాతీయ' ప్రతిభ

**-ఒలింపియాడ్‌లో చరిత వర్షిణి, చారిత్రిక విజయంపై పలువురు హర్షం**
**-గ్రాండ్ ప్రైజ్‌గా ల్యాప్‌టాప్, గోల్డ్ మెడల్, కైవసం**




కోవూరు /మార్చి /విజ్ఞాన్ ) జాతీయ స్థాయి విద్యా పోటీల్లో నెల్లూరు విద్యార్థిని తన మేధస్సును చాటి చెప్పింది. ప్రతిష్టాత్మకమైన ఐఎన్‌టీఎస్‌ఓ ఎడ్యుకేషన్ నిర్వహించిన 'నేషనల్ లెవల్ ఫైనల్‌ఒలింపియాడ్2025--26'లో శ్రీ చైతన్య పాఠశాల (నెల్లూరు--1 బ్రాంచ్)కు చెందిన 6వ తరగతి (సి5 బ్యాచ్) విద్యార్థిని బట్టు చరిత వర్షిణి విశేష ప్రతిభ కనబరిచి నెల్లూరు కి వన్నె తెచ్చింది. అత్యంత అరుదైన ఘనవిజయం సాధించింది. దేశవ్యాప్తంగా వేలాది మంది విద్యార్థులు పోటీ పడిన ఈ పరీక్షలో అత్యుత్తమ ఫలితాలు సాధించి పాఠశాల ప్రతిష్టను జాతీయ స్థాయికి తీసుకెళ్లిభారత దేశ ముకు పేరు ప్రతిష్ట లు తెచ్చి పెట్టింది ?బహుమతుల ప్రదానం: చరిత వర్షిణి సాధించిన ఈ అద్భుత విజయానికి గుర్తింపుగా సంస్థ ప్రతినిధులు ఆమెను ఘనంగా సత్కరించారు. గ్రాండ్ ప్రైజ్ కింద ల్యాప్‌టాప్, గోల్డ్ మెడల్ మరియు మెరిట్ సర్టిఫికేట్‌ను శ్రీ చైతన్య విద్యాసంస్థల ఏజీఎం చేతుల మీదుగా విద్యార్థినికి అందజేశారు. నెల్లూరు--1 బ్రాంచ్ చరిత్రలోనే ఒక విద్యార్థి ఒలింపియాడ్‌లో ల్యాప్‌టాప్ గెలుచుకోవడం ఇదే తొలిసారి కావడంతో పాఠశాలలో పండుగ వాతావరణం నెలకొంది.చరిత వర్షిణి కోవూరు ప్రొహిబిషన్ ఒ ఎక్సైజ్ ఇన్‌స్పెక్టర్ బి. కిషోర్,రాధిక దంపతుల కుమార్తె. తమ కుమార్తె జాతీయ స్థాయిలో ప్రతిభ చాటడంపై తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేశారు. విద్యార్థిని కృషి, ఉపాధ్యాయుల సరైన మార్గదర్శనం, తల్లిదండ్రుల ప్రోత్సాహం వల్లే ఈ విజయం సాధ్యమైందని పాఠశాల యాజమాన్యం కొనియాడింది. భవిష్యత్తులో ఆమె మరిన్ని శిఖరాలను అధిరోహించాలని ఉపాధ్యాయులు, తోటి విద్యార్థులు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు .

# హెచ్ పి వి వ్యాక్సినేషన్ ప్రారంభించిన జిల్లా కలెక్టర్.



గుంటూరు, మార్చ్ 10. గర్భాశయ ముఖ క్యాన్సర్ (సర్వీకల్ కాన్సర్ ) నివారణ కోసం 14 సంవత్సరాల బాలికలకు హెచ్ పివి వ్యాక్సిన్ వేయించాలని జిల్లా కలెక్టర్ ఏ. తమీమ్ అన్సారియా పిలుపునిచ్చారు. బృందావన్ గార్డెన్స్ ఆయుష్మాన్ ఆరోగ్య కేంద్రంలో మంగళవారం వ్యాక్సినేషన్ కార్యక్రమాన్ని కలెక్టర్ ప్రారంభించారు. తల్లిదండ్రులు 14సం.ల బాలికలకు వ్యాక్సినేషన్ వేయించాలని, జిల్లాలో 14సం.ల. బాలికలు 14వేల మంది ఉన్నారని చెప్పారు. ఈ కార్యక్రమంలో డి ఎం హెచ్ వో కే. విజయలక్ష్మీ, జిల్లా ఐమ్మియునైజేషన్ అధికారి శ్రావణ్ బాబు, డిపిఎమ్ఓ సుజాత, తహసిల్దార్ సుభాని, మొదలైనవారు పాల్గొన్నారు.

# గర్భాశయ ముఖద్వార క్యాన్సర్ నివారణ టీకాలు బాలికలకు వేయించాలి



పెట్లూరు మార్చి 10 పెట్లూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో 14 సంవత్సరాలు నిండిన బాలికలకు గర్భాశయ ముఖద్వార క్యాన్సర్ నివారణకు ఉపయోగపడే హెచ్‌పీవీ (హ్యూం - హ్యూమన్ పాపిలోమా వైరస్) టీకాల కార్యక్రమాన్ని ఘనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమాన్ని ఒంగోలు పార్లమెంట్ తెలుగు దేశం పార్టీ ఉపాధ్యక్షులు గొర్రెపాటి రామయ్య చౌదరి, పెట్లూరు గ్రామ పంచాయతీ సర్పంచ్ ఆరెతోటి ఝాన్సీరాణి చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బాలికల ఆరోగ్య పరిరక్షణలో హెచ్‌పీవీ టీకా ఎంతో ముఖ్యమని తెలిపారు. చిన్న వయస్సులోనే ఈ టీకా తీసుకోవడం ద్వారా భవిష్యత్తులో గర్భాశయ ముఖద్వార క్యాన్సర్ ప్రమాదాన్ని తగ్గించవచ్చని అన్నారు. తల్లిదండ్రులు తమ కుమార్తెలకు తప్పనిసరిగా ఈ టీకా వేయించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల తెలుగు దేశం పార్టీ అధ్యక్షులు కొర్రపాటి వీరభోగ వసంత రాయుడు, పెట్లూరు గ్రామ తెలుగు దేశం పార్టీ నాయకులు కందిమళ్ల లక్ష్మీనారాయణ పాల్గొన్నారు. అదేవిదంగా పెట్లూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారులు డాక్టర్ పి. అనూష, డాక్టర్ ఐ. ప్రియాంకతో పాటు వైద్య సిబ్బంది, స్థానిక నాయకులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

Printed by : KomalaguntaNageswararao, D.No.16-256/3,Up Stair,Near Hanuman Temple, Sankaraiah Bulidings, Rayaji Street, Nellore,Sri Potti Sriramulu Nellore Dist, ANDHRAPRADESH PIN NO -524001
Published by : KALIKI UDAYKUMAR REDDY D.No. Lig1- 697, Kallurupalli Housing Board Colony, Nellore- 524004, S.P.S.R. Nellore District.
Owned by : KALIKI UDAYKUMAR REDDY D.No. Lig1- 697, Kallurupalli Housing Board Colony, Nellore- 524004, S.P.S.R. Nellore District.
Printed at : Deepakroshan Graphics, Digital & Multicolour Printers, D.No.16-256/3,Up Stair,Near Hanuman Temple, Sankaraiah Bulidings, Rayaji Street, Nellore,Sri Potti Sriramulu Nellore Dist, ANDHRAPRADESH PIN NO -524001
Published at : D.No. Lig1- 697, Kallurupalli Housing Board Colony, Nellore- 524004, S.P.S.R. Nellore District.
Editor : KALIKI UDAYKUMAR REDDY D.No. Lig1- 697, Kallurupalli Housing Board Colony, Nellore- 524004, S.P.S.R. Nellore District.